# Andhra Jyothi

## Mantri Square Mall Start

**Date: 16-03-2010 | Edition: Bangalore | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 13 H: 9**

Clip: 1 of 1


భారతదేశంలోనే అతిపెద్ద

# 'మంత్రి స్క్వేర్ మాల్ ' నేడు ప్రారంభం



పాత్రికేయులతో మాట్లాడుతున్న మంత్రి డెవలపర్స్ సియండి సుశీల్‌మంత్రి

బెంగళూరు, మార్చి 15 (ఆన్‌లైన్ ప్రతినిధి) : భారతదేశపు అతిపెద్ద రిటైల్ మాల్ మంత్రి స్క్వేర్‌ను ముఖ్యమంత్రి యడ్యూరప్ప మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ విషయాన్ని సంస్థ సియండి సుశీల్‌మంత్రి సోమవారం పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.1.7మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250 రిటైల్ షాపులతో, 10వేలకు పైగా బ్రాండ్లతో ఈ మాల్ దేశంలోనే అతి పెద్ద దన్నారు. ఈ మాల్‌పై రూ 500 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. మరో రెండేళ్ళలో మెట్రో రైలు నేరుగా ఈ మాల్ రెండవ అంతస్తులోకి ప్రయాణం సాగిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులకు ఈ మాల్ ప్రధాన ఆకర్షణ కానుందన్నారు. 39 ఫుడ్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేశామన్నారు.

మాల్‌లోకి అడుగుపెడుతూనే టచ్ స్క్రీన్ సహాయంతో ఖాతాదారులు తమకు కావాల్సిన సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకొనే సదుపాయం ఉంటుందన్నారు. ఖాతాదారుల కోసం త్వరలో లాయల్టీ పథకాన్ని కూడా ప్రారంభించబోతున్నట్లు చెప్పారు.